# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 147 గుంటూరు, శుక్రవారం 06- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# రాయలసీమకు నీరు తెచ్చింది టీడీపీ



## ఘోర ప్రమాదం.. 16 మంది మృతి..

**ఇంటర్నెట్ డెస్క్:** మేఘాలయ రాష్ట్రంలో అక్రమ బొగ్గు తవ్వకాలుమరోసారి భారీ ప్రాణ నష్టానికి కారణమయ్యాయి. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలోని ఓ గనిలో బొగ్గు తవ్వుతుండగా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి 16 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే పేలుడికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. మేఘాలయలో ర్యాట్ హోల్మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, ఈ తవ్వకాలను 2014 నుంచి జాతీయ హరిత ట్రైబ్యునల్ నిషేధించింది. ర్యాట్ హోల్ అంటే.. సమాంతరంగా సన్నని గుంత తవ్వుతూ బొగ్గును బయటకు వెలికి తీసే పద్ధతి. సుమారు 3, 4 అడుగుల వెడల్పుతో ఈ గుంతలు ఉంటాయి. అచ్చం ఎలుకలు బొరియలు తవ్వినట్టుగా ఉంటాయి కాబట్టి దీనికి 'ర్యాట్ హోల్ మైనింగ్' అనే పేరు వచ్చింది. ఇటీవల ఈ తవ్వకాలపై ఎన్జీటీ నిషేధాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.



**అమరావతి, ఫిబ్రవరి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ వల్లే రాయలసీమ ప్రాంతానికి నీళ్లు వచ్చాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. గురువారం నాడు రాజధాని అమరావతిలో నీటి వినియోగదారుల సంఘాల సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఒకప్పుడు రైతుల ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను నేడు రైతు సానుకూలప్రదేశ్‌గా మారుస్తున్నామని చెప్పారు. నీటి సంరక్షణ చేయాలని, అయితే చాలా మంది దీన్ని పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో రాయలసీమలోని ఊట కాలువల్లోనూ నీళు సమృద్ధిగా ఉండేవని గుర్తు చేశారు సీఎం చంద్రబాబు. రాయలసీమ రాళ్ల సీమగా మారకుండా రతనాల సీమగా మార్చాలని టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం ఎన్టీఆర్.. ప్రాజెక్టులు చేపట్టారని ఈ సందర్భంగా వివరించారు. టీడీపీ చూపిన చొరవ కారణంగానే హంద్రీనీవా, గాలేరు- నగరి, తెలుగు గంగ ప్రాజెక్టులు వచ్చాయన్నారు. తెలుగు గంగ ప్రాజెక్ట్.. రాయలసీమను సస్యశ్యామలం చేస్తూ చెన్నై దాహార్తిని తీరుస్తోందని తెలిపారు.నీటి కోసం ప్రాంతాలు, రాష్ట్రాల మధ్య విభేదాలు వచ్చిన పరిస్థితి నెలకొందన్నారు. కావేరీ జల వివాదం అలాంటిదేనని చెప్పారు ముఖ్యమంత్రి. నీటి విలువ తెలిసిన వ్యక్తిగా 'నీరు- మీరు, నీరు- చెట్టు' వంటి కార్యక్రమాల ద్వారా ఇంకుడు గుంతల కార్యక్రమాలు గతంలో చేపట్టామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. దీని ద్వారా భూగర్భ జలాలు పెంచేలా భూమినే జలాశయంగా మార్చే ప్రక్రియ చేపట్టినట్లు వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా అనంతపురంలో చేపడుతున్న జల సంరక్షణ కార్యక్రమాన్ని మన్ కీ బాత్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించారని చెప్పుకొచ్చారు.పది లక్షల ఇంకుడు గుంతలు, మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటిని సద్వినియోగం చేస్తున్నామని వివరించారు. అనంతపురం జిల్లాను ఎడారి కాకుండా పండ్ల తోటల వనంగా మార్చామన్నారు. హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని 40 జీవనదుల నీటిని సమర్థంగా వినియోగించుకుంటే కరువనేదే ఉండదన్నారు. ప్రతీ ఎకరాకూ నీటిని ఇచ్చేలా ప్రయత్నాలు చేయాలంటూ నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

పరుగెత్తే నీటిని నిలపండి, నడిచే నీటిని జలాశయంగా మార్చండి, భూగర్భ జలాశయంలో నీటి నిల్వ పెరిగేలా చూడండంటూ వారికి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నీటిని సమర్థవంతంగా వినియోగిస్తామని స్పష్టం చేశారు చంద్రబాబు. నీటి ద్వారా ప్రగతి సాధించి పేదరికాన్ని నిర్మూలిస్తామన్నారు. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యత మీదేనంటూ సాగునీటి సంఘాలకు సూచించారు. ఇక కాల్వల మరమ్మతు పనులు ఇకపై సాగునీటి సంఘాలకే అప్పగిస్తామని వారికి సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తామని ఆ ప్రాంత ప్రజలకు సీఎం భరోసా ఇచ్చారు. సమయానికి రబీ, ఖరీఫ్ సాగుకు నీరిచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలంటూ రైతులకు ఆయన సూచించారు. రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా కార్యాచరణ చేపడతామన్నారు. ప్రకృతి సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలంటూ రైతులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.



## గత ప్రభుత్వాల కారణంగా భారత్ 6వ స్థానం నుంచి 11కు పడిపోయింది: మోదీ

**న్యూఢిల్లీ: ఫిబ్రవరి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బడ్జెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారువికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. స్వాతంత్ర్యం తొలి నాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు.

పలుదేశాలతో ట్రేడ్ డీల్స్..

ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంక కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు.

ప్రపంచానికి ఆశాకిరణం..

ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి

2 లో



## పయ్యావుల షాకింగ్ కామెంట్స్.

**అమరావతి, ఫిబ్రవరి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో అనుమానాలపై వాస్తవాలు చెబుతున్నామని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి లడ్డూ గట్టిగా ఉందని, సువాసన లేదని భక్తులు గతంలో తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పయ్యావుల మీడియాతో మాట్లాడారు. అప్పటి ఈవో ధర్మారెడ్డికి పోటు కార్మికులు చెపితే.. ఆర్గానిక్ నెయ్యి అలానే ఉంటుందని చెప్పారని ప్రస్తావించారు. ఈవో తన విధి నిర్వహణలో భాగంగా కి శాంపిల్స్ పంపారని గుర్తు చేశారు. రిపోర్టుతో అందరు నివ్వెరపోయారన్నారు. వా వ్యాల్యూలో తేడాతో కల్తీ జరిగినట్లుగా నివేదిక వచ్చిందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

2 లో



ఏపీ హైకోర్టును ఆశ్రయించిన మాజీ మంత్రి అంబటి రాంబాబు

2 లో

## సిట్ రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది: పవన్



**అమరావతి, ఫిబ్రవరి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశాలపై చాలా ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు.

వైసీపీ హయాంలో హిందూ మతంపై దాడులు..

ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. రాజకీయ లబ్ధి కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని పవన్ ప్రశ్నించారు. భగవంతుడిపైనా వైసీపీ పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని చెప్పుకొచ్చారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు.

మతాల ప్రస్తావన లేదు..

నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ

2 లో

## తెలంగాణ పురపోరులోకి జనసేన!



**ఫిబ్రవరి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ రాజకీయాల్ని షేక్ చేస్తున్న ఆ పార్టీ... ఇప్పుడు తెలంగాణలోనూ ప్రకంపనలు సృష్టిస్తోంది. మిత్రపక్షాలతో కలిసి మున్సిపల్ పోరుకు సై అన్నప్పటికీ, అధినేత ఇంకా రంగంలోకి దిగలేదు. అయినా, ప్రత్యర్థి పార్టీల నుంచి ముప్పేట దాడి మొదలైపోయింది.

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో... జనసేన పార్టీ హాట్ టాపిక్‌గా మారింది. ఓవైపు అధికారపక్షం.. మరోవైపు ప్రతిపక్షాలు... పోటాపోటీగా సిద్ధమవుతున్న వేళ.. జనసేన సైతం పురపోరులోకి ఎంట్రీ ఇవ్వడం ఆసక్తి రేపుతోంది. ఇప్పుడు ప్రచారానికి పవన్ వస్తున్నారనే ముచ్చట.. మరింత హీటు పుట్టిస్తోంది. తెలంగాణలోనూ జెండా పాతేందుకు ప్రయత్నిస్తోన్న ఆ పార్టీ... అందులో భాగంగానే... మున్సిపల్ ఎన్నికల్లో పలుచోట్ల అభ్యర్థులను నిలబెట్టింది. వారి పక్షాన ప్రచారం చేసేందుకు..

2 లో

## గత ప్రభుత్వాల కారణంగా భారత్ 6వ స్థానం నుంచి 11కు పడిపోయింది: మోదీ

వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

## సిట్ రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది: పవన్

నిర్ధారణ అయ్యింది. అయినా అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు.

భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి..

కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే నిజాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పయ్యావుల షాకింగ్ కామెంట్స్.

సీఎఫ్టీఆర్ఐ మరో నివేదిక..

నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆ విషయాలను ప్రజల ముందు పెట్టారని, నాటి రిపోర్టును వివరించారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ఈ కల్తీ వ్యవహారాన్ని తేల్చడానికి సిట్‌ను ఏర్పాటు చేశాం. దీనిలో మరో ఇద్దరు అధికారులను యాడ్ చేసి సీబీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కటీ తెలిసే జరిగింది. తెలియక కాదు... సీఎఫ్టీఆర్ఐ కూడా మరో నివేదిక ఇచ్చింది. బెటాసిస్టో స్టిరాయ్ దీనిలో ఉన్నట్లు పేర్కొంది. ఇంత తెలిసిన తర్వాత కూడా టీటీడీ మాజీ చైర్మన్ ఈ విషయాన్ని తొక్కిపెట్టారు. 60 లక్షల లీటర్ల కల్తీ నెయ్యి సరఫరా చేశారు, రూ.234 కోట్లు దుర్వినియోగమైంది' అని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు..

చిన్న అప్పన్న బోలేబాబా డెయిరీ దగ్గరకు వెళ్లి ఈ టెండర్ ఇవ్వాలని కోరారని.. వారు అంగీకరించలేదని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. 'వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. తర్వాత కూడా వారి సంస్థను తీసుకోవడం కుదరదని.. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీల ద్వారా సరఫరా చేయించారు. కిలోకు రూ.35లు నష్టానికి వారు సరఫరా చేశారు. ఇది వారికి ఎలా సాధ్యమైందో ఆలోచించాలి. రూ.320లకు నెయ్యి ఎలా ఇచ్చారు... బోలే బాబా అనే సంస్థ నెయ్యి అని పిలువబడే నెయ్యిని తయారు చేశారు. ఫామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను నెయ్యి వాసన వచ్చేలా, రంగువచ్చేలా తయారు చేశారు. బోలేబాబాలో పదిమంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. వీరిలో స్వీపర్లు, వాచ్‌మెన్‌లు కాకుండా ఆరుగురు ఉన్నారు' అని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

## ఏపీ హైకోర్టును ఆశ్రయించిన మాజీ మంత్రి అంబటి రాంబాబు

అమరావతి: మాజీ మంత్రి అంబటి రాంబాబు గురువారం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అంబటి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.. ఈ పిటిషన్‌ను విచారించేందుకు అంగీకరించింది. రాజకీయ కక్షసాధింపులో భాగంగా తనపై ఏడేళ్ల లోపు శిక్షపడే సెక్షన్లతో కేసులు నమోదు చేశారని రాంబాబు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసుల్లో ట్రయల్ కోర్టు(ఎతీఱఖశ్రీ జశీబతీ) తనకు రిమాండ్ విధించడాన్ని ఆయన హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తనపై ఉన్న కేసులను కొట్టివేసి, ఊరట కల్పించాలని కోరారు.

## ఆత్మకూరు దళితులకు ఇచ్చిన హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబు



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి .పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ఆత్మకూరు గ్రామ దళితులకు ఇచ్చిన హామీ మేరకు నాడు చంద్రబాబు నాయుడు వైసిపి దాడుల్లో ఆర్థికంగా నష్టపోయిన 115 మంది దళితులను ఆదుకునేందుకు ఈ రోజు కూటమి ప్రభుత్వం ఒక్కొ కుటుంబానికి రూ. లక్ష చొప్పున మొత్తం రూ. కోటి,15 లక్షల నగదు చెక్కులను వెల్దుర్తి క్యాంపు కార్యాలయం వద్ద మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులు మీదగా చెక్కులు అందజేయడం జరిగింది.

## తెలంగాణ పురపోరులోకి జనసేన!

పవన్ కూడా రెండ్రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు. అంతేకాదు, తన మిత్రపక్షం బీజేపీ అభ్యర్థులకు మద్దతుగానూ పవన్ ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.. పవన్‌ను కలిసి ఆహ్వానం పలికారు.

తెలంగాణలోకి మరోసారి ఎంట్రీ ఇస్తున్న పవన్.. రాష్ట్ర శాఖ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. ఈ నెల 7, 8 తేదీల్లో జనసేన పార్టీ అభ్యర్థులకు, అలాగే బీజేపీ పార్టీకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని పవన్ కల్యాణ్ తెలిపారు.

## స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని




(బెల్లంకొండ )(క్రైమ్ కౌంటర్)( నాయక్) పల్నాడు జిల్లకలెక్టర్ ఆదేశాల మేరకు "స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని" అనే కార్యక్రమాన్ని లాంచ్ చేయడం జరిగింది. ఎంపీడీవో యొక్క ఆదేశానుసారంగా ప్రతి గ్రామంలో అనారోగ్యంతో జీవించే కుటుంబాలను గుర్తించి, వారు ఆరోగ్యంగా ఎలా జీవించాలి మరియు భవిష్యత్తులో ఎటువంటి వ్యాధులు సోకకుండా ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించారు.

?బెల్లంకొండ మండలంలోని వెంకటాయపాలెం గ్రామ స్పెషల్ ఆఫీసర్‌గా హౌసింగ్ ఏఈ కురువెళ్ళ జోగారావు ప్రత్యేకంగా వ్యవహరించారు. వీరితో పాటు మిడ్లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఏఎన్ఎం, ప్రకృతి వ్యవసాయ ఖూూ మరియు ఆశా వర్కర్ల వంటి ఆరోగ్య సంబంధిత అధికారుల చేత ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలను ఆదుకోవడానికి వారిని డోక్రా గ్రూపుల్లోకి మార్చడం వంటి కీలక అంశాలపై చర్చించారు.

?అలాగే, తక్కువ వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల కలిగే ఇబ్బందుల గురించి, యువత మత్తు పానీయాలకు బానిస కాకుండా తీసుకోవాల్సిన మెలకువలను వివరిస్తూ స్పెషల్ ఆఫీసర్ ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో మరియు గ్రామ నాయకులు శ్రీరామమూర్తి సమక్షంలో అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది.

## గ్రామాలలో పేదలకు మెరుగైన వైద్య సేవలు నందిగాం ఆశీర్వాదం






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ : స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చంద్రబాబు ఆదేశానుసారం స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని అనే కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆలోచన విధానంతో గ్రామంలో ఉన్న ఆరోగ్య సేవకులు అంగనవాడి కార్యకర్తలు డ్వాక్రా గ్రూప్ సభ్యులు గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ పెద్దలతో కోనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి రోగులకు అనేక సూచనలు సలహాలు ఇస్తున్న అచ్చంపేట తెదేపా మండల పార్టీ నాయకులు నందిగం ఆశీర్వాదం గ్రామ సర్పంచ్ ఏ కుల రాములుమ్మ పెద్దలు వడ్లమూడి చందు వాసిరెడ్డి రవి మచ్చ సుధాకర్ పలకలూరి బాలయ్య ఏఎన్ఎంలు అంగన్వాడి కార్యకర్తలు వెలుగు సిబ్బంది సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని పిన్నెల్లి రమా .



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు గ్రామానికి చెందిన మాదినేడి శ్రీనివాసరావు కుమార్తె అపర్ణ పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా మరియు వైఎస్ఆర్సిపి దుర్గి మండలం అధ్యక్షుడు ఉన్నం వెంకటేశ్వర్లు (పెద్దబ్బాయి), శ్రీనివాసరెడ్డి,దేశం శ్రీనివాస రెడ్డి,బూడిద శ్రీనివాసరావు, బూడిద సైదులు,రామిశెట్టి బాబురావు,పుట్టా మారుతి ప్రసాద్, సుబ్రహ్మణ్యం,కొల్లి హనుమయ్య,లింగా గురవయ్య,పులిమెల మాణిక్యం,మాచర్ల మైఖేల్,మాచర్ల యేసయ్య,పులిమేల దాస్,పులిమేల ప్రసాద్,ఏరువ నాగేశ్వరరావు,ఏరువా రాణి,మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## వడ్లమూడి అప్పారావు ఆధ్వర్యంలో రాజధానికి తరలి వెళ్లిన బస్సు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : రాజధాని పెరేడ్ గ్రౌండ్లో చంద్రబాబు సమక్షంలో జరుగుతున్న నీటి సంరక్షణ భద్రత భవిష్యత్తు కార్యక్రమానికి పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు ఆధ్వర్యంలో పెదకూరపాడు సెక్షన్ ఏఈ మరియు సిబ్బందితో కలిసి పెదకూరపాడు మండలం నుండి సాగునీటి సంఘ అధ్యక్షులతో బయలుదేరి గురువారం రాజధాని కి వెళ్లిన బస్సు జండా ఊపి ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు ఎటుకూరి బ్రహ్మయ్య, నియోజకవర్గ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు ముంతాజ్, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, హాస్పిటల్ కమిటీ చైర్మన్ హంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు బెల్లంకొండ గోపాలరావు, మాజీ అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ మిలటరీ మౌలాలి, పెదకూరపాడు గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు మలాట్ రఫీ తదితరులు

## గట్లపల్లి స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని - సూపర్వైజర్ పద్మజ రాణి






క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి: గుట్లపల్లి గ్రామ సచివాలయంలో అంగన్వాడీ సూపర్వైజర్ పద్మజ రాణి బాలింతలకు,గర్భిణీలకు, మీటింగ్ ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు అవగాహన చిరు ధాన్యాలు పప్పులు మంచి ఆహారము తీసుకోవాలని ఆరోగ్య ఉపయోగాలు గురించి మాట్లాడారు,బాల్య వివాహాలు గురించి మాట్లాడారు కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు, ఏ యన్ యం, డాక్టర్లు,సిబంది, పాల్గొన్నారు,

## స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో సాయి లీల







క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు : పదకూరపాడు గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు మండల ఎంపీడీవో సాయి లీల . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు మండల స్పెషల్ అధికారి సుభాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని రమణ, హాస్పటల్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఇతరాత్ర శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## క్రోసూరు జడ్పీ హైస్కూల్లో ముగిసిన విద్య కార్యక్రమాలు






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు క్రోసూరు న్యూస్ : ప్రతి విద్యార్థి సబ్జెక్టు మీద వంద శాతం మార్కులు ఎలా సాధించాలనే ముగింపు కార్యక్రమంక్రోసూరు మండల కేంద్రమైన క్రోసూరు లోని జడ్పీ హైస్కూల్ ఉన్నత పాఠశాల లో పెదకూరపాడు నియోజకవర్గ స్థాయిలో ర్యాంకు అటైన్మెంట్ ప్రోగ్రాం రెండు రోజుల కార్యక్రమం గురువారంతో ముగిసింది. చివరి రోజున సుమారుగా 140 మంది విద్యార్థులు 33 పాఠశాల నుండి హాజరై తెలుగు హిందీ ఇంగ్లీష్ సబ్జెక్టులలో 100 కి 100 మార్కులు ఎలా సాధించాలో రిసోర్స్ పర్సనల్ ద్వారా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు 1,2 గణేష్ , కృష్ణ మరియు జయభారత సంస్థల అధినేత జనేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంతో మంచి విషయాలు నేర్చుకున్నారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను బహుకరించారు.


## నీరు ప్రగతి జల హారతి సాగునీటి సభకు హాజరైన లింగంగుంట్ల నాయకులు



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : నీరు ప్రగతి జలహారతి సాగునీటి సంఘాలు భాగస్వామ్యం సభకు హాజరైన పెదకూరపాడు మండలం లింగం గుంట్ల మేజర్ నీటి సంఘాలు ప్రెసిడెంట్, వేదగిరి రామచంద్ర రావు ,వైస్ ప్రెసిడెంట్ మేదరమెట్ల శ్రీనివాస్, మెంబర్స్ బోడపాటి శ్రీనివాసరావు, బోడపాటి శేషగిరిరావు, మరియు ఎండ్లూరి ప్రసాదరావు, యర్రంనేని విశ్వేశ్వరరావు, మన్నే హరిబాబు తదితరులు

## క్రోసూరు మండలం కోసూరు గ్రామంలో, సంత్ రవిదాస్ జి గారి జయంతి ఉత్సవాలు లో భాగంగా ముగింపు





క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు క్రోసూరు సెంటర్లో చర్మకారుడు చిలక ఏబుని శాలువాతో సత్కరించి రవి దాస్ జి గారి ఫోటోను బహూకరించి, పూలమాలతో సత్కరించటమైనది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కే బ్రహ్మయ్య గారు, పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మేళం మధుబాబుగారు, క్రోసూరు మండల పార్టీ అధ్యక్షులు దమ్మాలపాటి శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పడకండ్ల లక్ష్మాచారి, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వీరబాబు, ఎస్సీ సెల్ నాయకులు చిన్న వెంకయ్య, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కంటు సాయి, మండల జనరల్ సెక్రటరీ తుమ్మపూడి వెంకటేశ్వరరెడ్డి, మహిళా నాయకురాలు రావెళ్ల సౌజన్య, తిరుపతమ్మ, బెల్లంకొండ మండల అధ్యక్షులు ఓర్చు రాజు, సాంబశివరావు, సత్యనారాయణ, తిరుపతి స్వామి ,కోసూరు వేణుగోపాలరావు, రైతు వేణు బాబు, నాగవరం సింగడి మస్తాన్రావు, ఉపాధ్యక్షులు పులిబండ్ల సాయి వెన్నెల, పొట్లచెరువు శీను, డాక్టర్ నరసింహ రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దు కామేశ్వర చారి గారు ఇంకా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రజలు ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోవాలి గుంజ గంగారావు






క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : సమాజంలో ప్రజలు ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోవాలని పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు గురువారం అన్నారు . ఆరోగ్యకరమైన సమాజం ద్వారానే అన్ని రంగాలలో ప్రజలు ముందుకు పోగలరని చెప్పారు. ఆరోగ్యం బాగుంటేనే కదా మనం ఏ పనైనా చేయగలిగేది అని అన్నారు . స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని ఆరోగ్యకరమైన సమాజం దిశగా అనే కార్యక్రమంలో అధికారులతో కలిసి గంగారావు బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు . ఇంకా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీఠ వేస్తుందని, ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు . తెలియజేశారు. అనారోగ్యంతో జీవించే కుటుంబాలను గ్రామాలలో గుర్తించి, ప్రభుత్వ అధికారులు వారికి ఆరోగ్యకరమైన జీవనశైలి నేర్పాలని, భవిష్యత్తులో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు సోకకుండా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు గంగారావు. ఆరోగ్య సంబంధిత అధికారులు ప్రజలకు ఆరోగ్యంపై సమగ్ర అవగాహన కల్పించాలన్నారు . ముఖ్యంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలను ఆదుకోవడానికి వారిని డ్వాక్రా గ్రూపుల్లోకి మార్చడం వంటి కీలక అంశాలపై కార్యక్రమంలో చర్చించారు.

అలాగే, తక్కువ వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల కలిగే ఇబ్బందుల గురించి, యువత మత్తు పానీయాలకు బానిస కాకుండా తీసుకోవాల్సిన మెలకువలను ఎంపీడీవో సుజాత తెలియజేశారు . ఈ కార్యక్రమంలో నందిరాజుపాలెం సొసైటీ చైర్ పర్సన్ ఓర్చు ఆనంద్, స్పెషల్ అధికారి గోవిందు, అంగన్వాడి సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, నితీష్, మణికంఠ, ఏసు పదం, వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు

## ప్రజల కోసం పుట్టిన నాయకుడు కొమ్మాలపాటి శ్రీధర్

క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ప్రజల కోసం పుట్టిన నాయకుడని పల్నాడు, పెద్దకూరపాడు నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు ఆయన్ని కొనియాడుతున్నారు . గత రెండు నెలల నుంచి ఆయన పల్నాడు జిల్లా రాజకీయాలలో లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లలో గుబులు మొదలైంది . కార్యకర్తలను ఆదుకునే నాయకుడు లేడు అంటూ గగ్గోలు పెడుతున్నారు . ఒకపక్క నాయకులు మరొక పక్క కార్యకర్తలు కొమ్మాలపాటి లేకపోవడంతో దిగులు విచారణతో హుషారుగా కార్యక్రమాలలో పాల్గొనడం తగ్గించారు . కష్టాల్లో ఆర్థికంగా ఆదుకునే కొమ్మాలపాటి లేకుంటే పల్నాడు జిల్లాలో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలుగు తమ్ముళ్లు అంటున్నారు. కొమ్మలపాటికి ఎమ్మెల్సీ ఇచ్చిందాకా జిల్లా రాజకీయాల్లో ఏదో ఒక మంచి పదవి ఇచ్చి ప్రజాక్షేత్రంలో నిలపాలని పదేపదే తెలుగు తమ్ముళ్లు అధిష్టానానికి విన్నవిస్తూ పత్రికల ద్వారా తమ ప్రార్ధనను చంద్రబాబుకు తెలపాలని కోరుతున్నారు . అయ్యా చంద్రబాబు గారు, లోకేష్ బాబు కొమ్మాలపాటి కార్యకర్తలు, నాయకుల్ని ఆర్థికంగా ఆదుకునే వాడయ్యా కష్టాలలో, హాని చేసేవాడు కాదు అతను మంచి పదవిలో ఉండటం మనకి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మంచిదయ్యా అంటూ వెంటనే పార్టీ పదవి ప్రకటించాలని వారి అంతరంగంలోని మాటలను వాస్తవాలను మీడియాకు తెలుపుతున్నారు .



## శానంపూడి - మతుకుమల్లి వాగుపై కాజ్వే నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం శావల్యాపురం మండలం శానంపూడి గ్రామం నుంచి మతుకుమల్లి వరకు వెళ్లే మార్గంలో వాగుపై 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న కాజ్వే పనులకు ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. జీవీ గారు మాట్లాడుతూ..వర్షాకాలంలో ఈ వాగు పొంగి ప్రవహించడం వల్ల శానంపూడి, మతుకుమల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయి ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఈ కాజ్వే నిర్మాణంతో ఆ సమస్య శాశ్వతంగా తొలగిపోతుందని తెలిపారు. రూ. 40 లక్షల నిధులతో చేపట్టే ఈ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామానికి బి.టి. రోడ్లు, డ్రైనేజీలు మరియు రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సినిమా



## కృష్ణ గారు లేకపోతే ఇండస్ట్రీలో అదే ఆఖరి రోజు..

సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ తన సినీ ప్రస్థానాన్ని, ముఖ్యంగా సూపర్ స్టార్ కృష్ణ, శివాజీ గణేశన్‌లతో తనకు గల అనుబంధాన్ని పరుచూరి పలుకులు కార్యక్రమంలో గతంలో వివరించారు. 1981 అక్టోబర్‌లో అధ్యాపక ఉద్యోగాన్ని విడిచిపెట్టి సినిమా అవకాశాల కోసం మద్రాసు బయలుదేరిన రోజుల నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. అప్పట్లో నెలకు కేవలం పదుకొండు వందల రూపాయల జీతం పొందే గోపాలకృష్ణకు, మద్రాసు వెళ్లే నిర్ణయం ఒక సవాలుగా మారింది. తన భార్య, ముగ్గురు పిల్లల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ, మద్రాసులో అవకాశం రాకపోతే కుటుంబం ఎలా బ్రతకాలనే ప్రశ్న ఆయన మదిని తొలిచివేస్తున్న సమయం అది. దీనికి సమాధానంగా, అక్టోబరు 21న సెలవు తీసుకున్న పరుచూరి, నవంబర్ 1న బయలుదేరి, నవంబర్ 30లోగా నెల ఖర్చులకు పోగా, పదుకొండు వందల రూపాయలు సంపాదించి తెస్తానని, లేకపోతే తిరిగి వచ్చి ఉద్యోగంలో కొనసాగుతానని సవాలు చేశారు. మద్రాసు వెళ్ళేటప్పుడు రైల్వే స్టేషన్‌లో వెయిట్ మిషన్ నుంచి వచ్చిన ఒక కార్డు, "నీది ఒక విచిత్రమైన జీవితం. ఒక ద్వారం మూసుకుంటే ఇంకో ద్వారం నీకు తెరుచుకుంటుంది" అని చెప్పింది. ఇది ఆయనకు విశ్వాసాన్ని కలిగించింది. మద్రాసులో మొదట రాఘవేంద్రరావు గారికి కథ చెప్పినా.. ఆయనకు నచ్చలేదు. అలా రోజులు గడిచిపోతుండగా, పద్నాలుగో రోజున అడవి సింహాలు చిత్ర దర్శకుడు అడిశిమిల్లి శేషారావు పరుచూరిని పిలిచి ఒక పరీక్ష పెట్టారు. నివురుగప్పిన నిప్పు చిత్ర క్లైమాక్స్ రాయమని కోరారు. అప్పటివరకు రాసిన వెర్షన్స్.. కృష్ణకు నచ్చినా శివాజీ గణేశన్‌కు నచ్చట్లా.. శివాజీకి నచ్చితో.. కృష్ణ గారికి నచ్చడం లేదని వివరించారు.శేషారావు సూచన మేరకు పరుచూరి గోపాలకృష్ణ 14-16 పేజీల క్లైమాక్స్‌ను రాశారు. దర్శకత్వ శాఖలో పనిచేసే కే. మురళీ మోహన్‌రావు ఆ క్లైమాక్స్‌ను మెచ్చుకున్నారు. ఆ తర్వాత కో డైరెక్టర్ బాపయ్య కూడా ఆ క్లైమాక్స్ వెర్షన్‌కు ముగ్ధుడయ్యారు. అనంతరం శివాజీ గణేశన్ వద్దకు తీసుకెళ్లగా, ఆయన కళ్లు మూసుకుని విన్నారు. చదవడం పూర్తవగానే, "నువ్వు ఎన్టీ రామారావు ఫ్యాన్‌వా?" అని ప్రశ్నించి, రామారావు గారు పలికినట్లే డైలాగ్స్ పలుకుతున్నాడు అని మెచ్చుకున్నారు. శివాజీ గణేశన్ కూడా ఓకే చెప్పడంతో, సూపర్ స్టార్ కృష్ణకు వినిపించారు. కృష్ణ కూడా క్లైమాక్స్‌ను అంగీకరించారు. ఈ నిర్ణయం పరుచూరి గోపాలకృష్ణ సినీ జీవితానికి ఒక పునాదిగా నిలిచింది. ఈ విజయం తర్వాత, అడిశిమిల్లి శేషారావు ఆయనకు ఎంత కావాలని అడగగా, పరుచూరి కృతజ్ఞతతో డబ్బు వద్దన్నారు.

ఆ తర్వాత అగ్నిజ్వాల సినిమా స్క్రిప్ట్ రాసే అవకాశం వచ్చింది. ఆ సినిమాకు గోపాలకృష్ణ పదిహేను వేల రూపాయలు డిమాండ్ చేయగా.. ఐదు వేల రూపాయల అడ్వాన్స్ అందుకున్నారు. అదే రాత్రి, పి.సి.రెడ్డి బంగారు భూమి చిత్రంలోని పదుకొండు సీన్లు రాసే అవకాశం వచ్చి, మరో వెయ్యి నూటపదహారు రూపాయలు సంపాదించారు. మహారథి గారి అబ్బాయి చిట్టి ద్వారా మరో సినిమాకు ఐదు వేల రూపాయల అడ్వాన్స్ కూడా వచ్చింది. కేవలం ఏడు రోజుల్లోనే, గోపాలకృష్ణ పదుకొండు వేల రూపాయలకు పైగా సంపాదించి, నవంబర్ 30వ తేదీ రాత్రి ఇంటికి తిరిగి వెళ్లారు. పదుకొండు వందల రూపాయలు సంపాదించి రమ్మన్న తన భార్యకు, పది నెలల జీతానికి సమానమైన డబ్బుతో తిరిగి వచ్చి తన సవాలులో గెలిచానని నిరూపించారు.





## షుగర్ ఉన్నవారు స్వీట్ కార్న్ తింటే ఏమవుతుంది?

ఆహారపు అలవాట్లలో చిన్న మార్పులు కూడా షుగర్ పేషెంట్లకు రక్తంలో చక్కెర స్థాయిలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఈ క్రమంలోనే చాలా మందికి వచ్చే సందేహం.. స్వీట్ కార్న్ తినవచ్చా? నిజానికి చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇష్టపడే ఈ స్నాక్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే ఇది తింటే షుగర్ పేషెంట్లకు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుందా..? అనే ప్రశ్న చాలా మందిని వేధిస్తుంటుంది. స్వీట్ కార్న్‌లోని పోషక విలువలు, అది డయాబెటిస్‌పై చూపే ప్రభావాల గురించి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

డయాబెటిస్‌పై స్వీట్ కార్న్ ప్రభావం

తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ : స్వీట్ కార్న్ స్కోరు 52-55 మధ్య ఉంటుంది. ఇది తక్కువ నుండి మితమైన కేటగిరీ కిందకు వస్తుంది. అంటే ఇతర పిండి పదార్థాల ఆహారాలతో పోలిస్తే, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచదు.

డైటరీ ఫైబర్: ఇందులో పీచు పదార్థం ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ నెమ్మదిగా సాగుతుంది. ఫలితంగా చక్కెర శోషణ నిదానంగా జరిగి ఇన్సులిన్ స్పైక్స్ రాకుండా ఉంటాయి.అద్భుతమైన యాంటీఆక్సిడెంట్స్: ఇందులో ఉండే లుటీన్, జియాక్సంతిన్ కంటి చూపును మెరుగుపరుస్తాయి. మధుమేహం వల్ల వచ్చే కంటి సమస్యల నుంచి రక్షణ కల్పిస్తాయి.ముఖ్యమైన పోషకాలు: విటమిన్ లతో పాటు మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు గుండె ఆరోగ్యానికి, ఇన్సులిన్ సెన్సిటివిటీకి తోడ్పడతాయి.

ప్రతికూల అంశాలుఅధిక కార్బోహైడ్రేట్లు: స్వీట్ కార్న్‌లో పిండి పదార్థాలు సహజంగానే ఎక్కువగా ఉంటాయి. కాబట్టి మోతాదు మించితే రక్తంలో చక్కెర పెరగడం ఖాయం. ప్రాసెస్ చేసిన ఉత్పత్తులు: డబ్బాలో నిల్వ చేసిన లేదా స్వీటెనర్లు కలిపిన స్వీట్ కార్న్ ఉత్పత్తులు మధుమేహులకు అత్యంత ప్రమాదకరం. వీటిలో సోడియం, షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది.



## ఉదయాన్నే ఒక్క గ్లాసు తాగండి చాలు..

మన వంటింట్లో ప్రతిరోజు వాడే దినుసులలో మెంతులు ఒకటి.. కేవలం వంటకు రుచిని ఇవ్వడమే కాదు, మెంతులు అద్భుతమైన ఔషధ గుణాలతో నిండి ఉన్నాయని చాలామందికి తెలియదు. ఆరోగ్యానికి, ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. నిత్యం వీటిని సరైన పద్ధతిలో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. ఉదయాన్నే పరగడుపున మెంతుల నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని డైటీషియన్లు చెబుతున్నారు. మెంతుల నీరు.. ఫైబర్, ఐరన్, మెగ్నీషియం, ప్రోటీన్, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలతో కూడిన శక్తివంతమైన పానీయం. రాత్రి నానబెట్టిన మెంతుల నీటిని ఉదయం పరగడుపున తాగడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది.. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.. బరువు తగ్గుదలకు సహాయపడుతుందని డైటీషియన్లు చెబుతున్నారు.

మెంతులు, మెంతుల నీటి వల్ల కలిగే లాభాలు..

మెంతులు, మెంతుల నీరు బాలింతలలో తల్లిపాలు పెంచడానికి ఎంతగానో సహాయపడతాయి. మెంతికూరను ఆహారంలో చేర్చడం లేదా మెంతులతో చేసిన దోసెలు, ఇడ్లీలు తీసుకోవడం ద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుంది.

గర్భధారణ సమయంలో, ప్రసవాన్ని సులభతరం చేయడానికి, గర్భాశయ సంబంధ సమస్యలను తగ్గించడానికి మెంతులు ఉపయోగపడతాయి. ప్రసవం తర్వాత పేగుల కదలికను మెరుగుపరచి, నడుము నొప్పి వంటి సమస్యలను నివారిస్తాయి.

అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడేవారు రోజుకు 10-20 గ్రాముల మెంతులను నీటిలో లేదా మజ్జిగలో కలిపి తీసుకుంటే కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.

మధుమేహం నియంత్రణకు మెంతులు, మెంతుల నీరు అద్భుత ఔషధం. ప్రతిరోజూ ఒక టీస్పూన్ మెంతి పొడిని మూడు సార్లు తీసుకోవడం లేదా నానబెట్టిన మెంతులను నీటితో పాటు సేవించడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

మలబద్ధకం సమస్య ఉన్నవారు 2-3 చెంచాల నానబెట్టిన మెంతులను తింటే విరేచనం సాఫీగా అవుతుంది.

జ్వరం, గొంతునొప్పి తగ్గించడానికి మెంతులు, తేనె, నిమ్మరసం కలిపిన కషాయం ఉపశమనం ఇస్తుంది.

మెంతులను ఇలా తీసుకోండి..

ఈ విధంగా మెంతులు మనకు తెలియని ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వాటిని సరైన రీతిలో ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా అనేక సమస్యల నుండి విముక్తి పొందవచ్చు. ఆరోగ్యకరమైన జీవనం కోసం మెంతులను మీ దినచర్యలో చేర్చుకోవాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.. ముందుగా రాత్రి పూట మెంతులను నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగడంతోపాటు.. తినవచ్చు.. లేదా మెంతుల పొడిని నీటిలో మరిగించి తీసుకోవచ్చు.. లేకపోతే.. మెంతికూరను మీ ఆహారంలో జోడించుకోండి.. అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటే వీటిని ఉపయోగించే ముందు ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది.

## వడోదరలో ఆర్‌సీబీ విశ్వరూపం.

వడోదర వేదికగా జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్ మ్యాచ్ అభిమానులకు అసలైన మజాను అందించింది. భారీ స్కోర్లు నమోదైన ఈ ఉత్కంఠ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంచలన విజయం సాధించి, వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా అవతరించింది. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 204 పరుగుల భారీ లక్ష్యాన్ని మంధాన సేన ఇంకా 3 బంతులు మిగిలి ఉండగానే ఛేదించి చరిత్ర సృష్టించింది. ఆఖరి నిమిషం వరకు విజయం ఇరుపక్షాల మధ్య దోబూచులాడినా, బెంగళూరు బ్యాటర్ల ధైర్యం ముందు ఢిల్లీ బౌలర్లు తలవంచక తప్పలేదు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించింది. ఓపెనర్లు లిజెల్ లీ (37), షెఫాలీ వర్మ (20) మంచి ఆరంభాన్ని ఇవ్వగా, కెప్టెన్ జెమిమా రోడ్రిగ్స్ (57) కప్టెన్సీ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. ఆమెకు తోడుగా లారా వోల్వార్డ్ (44), చివర్లో చినెల్ హెన్రీ (15 బంతుల్లో 35లి) మెరుపులు మెరిపించడంతో ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 203/4 పరుగుల భారీ స్కోరు సాధించింది. డబ్ల్యూపీఎల్ ఫైనల్ చరిత్రలో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం.

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి తొమ్మిది పరుగులకే గ్రేస్ హారిస్ వికెట్ కోల్పోయి ఎదురుదెబ్బ తగిలింది. అయితే, కెప్టెన్ స్మృతి మంధాన (87), జార్జియా వోల్ (79) మైదానంలో పూనకం వచ్చినట్లు ఆడారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 165 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఢిల్లీ బౌలర్లకు చుక్కలు చూపించారు. ముఖ్యంగా మంధాన కేవలం 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది, డబ్ల్యూపీఎల్ ఫైనల్స్ చరిత్రలో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డును తన పేరిట లిఖించుకుంది.

విజయం దిశగా సాగుతున్న ఆర్‌సీబీకి చివరి ఓవర్లలో ఢిల్లీ బౌలర్లు షాక్ ఇచ్చారు. జార్జియా వోల్, రిచా ఘోష్, చివరలో కెప్టెన్ మంధాన 19వ ఓవర్లో అవుట్ కావడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. ఆఖరి ఓవర్లో బెంగళూరు గెలుపుకు 10 పరుగులు అవసరమైన దశలో, ఢిల్లీ బౌలర్లు ఒత్తిడి పెంచారు. అయితే ఆర్‌సీబీ లోయర్ ఆర్డర్ బ్యాటర్లు సంయమనంతో ఆడి ఇంకా 3 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించారు. దీంతో వరుసగా రెండో ఏడాది ఆర్‌సీబీ ఛాంపియన్‌గా నిలవగా, ఢిల్లీకి మళ్ళీ రన్నరప్ నిరాశే మిగిలింది.



## వడోదరలో చెలరేగిన ఢిల్లీ బ్యాటర్లు..

వడోదరలోని బీసీఏ స్టేడియం వేదికగా జరుగుతున్న మహిళల ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్ మ్యాచ్ రసవత్తరంగా సాగుతోంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిర్ణయం ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ ధాటికి తలకిందులైనట్లు కనిపిస్తోంది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 203 పరుగుల భారీ స్కోరు సాధించి, ఆర్‌సీబీ ముందు 204 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా లిజెల్ లీ (37) ఆరంభంలోనే సయాలి సత్ఘరే వేసిన ఓవర్‌లో వరుసగా రెండు సిక్సర్లు, ఒక ఫోర్ బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. మరో ఓపెనర్ షెఫాలీ వర్మ (20) తక్కువ స్కోరుకే అవుట్ అయినప్పటికీ, కెప్టెన్ జెమిమా రోడ్రిగ్స్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. జెమిమా కేవలం 32 బంతుల్లో 7 ఫోర్ల సాయంతో 50 పరుగులు పూర్తి చేసి తన క్లాస్ చూపించింది.

జెమిమా అవుట్ అయిన తర్వాత కూడా ఢిల్లీ పరుగుల వేగం తగ్గలేదు. లారా వోల్వార్డ్,షెనెల్లే హెన్రీ ఆర్‌సీబీ బౌలర్లను టార్గెట్ చేస్తూ భారీ షాట్లు ఆడారు. 18 ఓవర్లకే 164 పరుగులు చేసిన ఢిల్లీ, చివరి రెండు ఓవర్లలో మరింత దూకుడు ప్రదర్శించి స్కోరును 200 దాటించింది. లారా వూల్‌వార్ట్ 44 పరుగులు చేయగా, షెనెల్లే హెన్రీ 15 బంతుల్లో అజేయంగా 35 పరుగులు చేసింది. ఆర్‌సీబీ బౌలర్లలో లారెన్ బెల్ 4 ఓవర్లలో కేవలం 19 పరుగులే ఇచ్చి కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినప్పటికీ, మిగిలిన వారు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అరుంధతి రెడ్డి ఒక వికెట్ తీసినా 40 పరుగులు ఇచ్చింది.

వడోదరలోని కోటంబి స్టేడియం పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. ఇక్కడ 160 పరుగుల స్కోరును ఛేజ్ చేయడమే గగనంగా ఉన్న తరుణంలో, ఆర్‌సీబీ ముందు ఏకంగా 204 పరుగుల లక్ష్యం ఉంది. అంటే ప్రతి ఓవర్‌కు 10 పరుగులకు పైగా రేటుతో బ్యాటింగ్ చేయాలి. రెండో ఇన్నింగ్స్‌లో డ్యూ ప్రభావం ఉంటే బ్యాటింగ్‌కు కొంచెం వెసులుబాటు దొరికే అవకాశం ఉందని కెప్టెన్ స్మృతి మంధాన ఆశిస్తోంది. ఇప్పుడు అంతా స్మృతి మంధాన, గ్రేస్ హారిస్ చేతుల్లోనే ఉంది. ఆర్‌సీబీ వరుసగా రెండో టైటిల్ గెలవాలంటే పవర్‌ప్లేలో భారీగా పరుగులు రాబట్టాలి. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో మరిజన్నే కాప్, స్నేహ రాణా, మిన్ను మణిలు ఆర్‌సీబీని అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఢిల్లీ వరుసగా మూడు సార్లు ఫైనల్లో ఓడిపోయింది, ఈసారి 203 పరుగుల భారీ స్కోరుతో తమ మొదటి టైటిల్‌ను ముద్దాడాలని పట్టుదలగా ఉంది.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.